**Taamere Aqlaque kyom Aur Kaise?**
**(Telugu)**

# జాతి నిర్మాణంలో నైతిక విలువలు


మూలం

**మౌలానా సయ్యద్ అబుల్ ఆలా మౌదూది (రహ్మలై)**

అనువాదం

**అబ్బాదుల్లా**



**తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్ట్**
సందేశభవనం, లక్కడ్‌కోట్,
హైదరాబాద్-500 002.




**Jaati Nirmanamlo Naitika Viluvalu**
**Taamere Aqlaque kyom Aur Kaise? (Telugu)**


**TIP Series No. : 161**

Written by : Maulana Syed Abul A'la Maududi

Translated by : Abbadulla



All Rights Reserved with Publishers



First Edition : December 2006

Copies : 2000

**Price : Rs. 8**

ISBN : 81-88241-57-1

Published by : **Telugu Islamic Publications Trust** (Regd.)
Sandesha Bhavanam,
Lakkadkot, Chatta Bazar,
Hyderabad-500 002. India.
Phone: 24564583
Fax : +91 +40 – 24576237
e-mail: tiphyderabad@rediffmail.com

Typeset by : Geeturai Graphics
Lakkadkot, Hyderabad-2.

Printed at : Cosmic Printers
Lakkadkot, Hyderabad-2.

అనంతకరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

# జాతి నిర్మాణంలో నైతిక విలువలు

నీతినడవడికలు కలిగి ఉండటమే అసలైన మానవతా లక్షణం. మానవునికి పశువుకు తేడా నీతినడవడికలే. మనిషి ఇహపరాలలో కృతకృత్యుడు కావాలంటే అతనికి నైతికవిలువలే ఆధారమవుతాయి. వ్యక్తులు, సమాజం నైతిక విలువలు లేకుండా విజయవంతంగా మనగలగలేరు. జీవితంలోని ఏ రంగమైనా సరే నైతిక విలువలు పాటించకుండా మానవత్వం పరిణతి పొందజాలదు. ఏదైనా ఒక గ్రామం లేక పట్టణాన్ని తీసుకోండి, అక్కడి ప్రజలకు శాంతి రక్షణలు కావాలంటే ప్రజల జీవితం పవిత్రంగా ఉండాలి, ప్రాణానికి హానిలేకుండా ఉండాలి. ప్రజల హక్కులు పరిరక్షించబడాలి. హక్కుల పరిరక్షణ కోసం ప్రతి వ్యక్తికీ బాధ్యతలు ఉండాలి. అప్పుడే గ్రామాలు, పట్టణాలు శాంతికి నిలయాలవుతాయి. అలా కాకుండా బలవంతులు, ధనికులు విర్ర వీగుతూ, మమ్ములనెదిరించే వారెవరైనా ఉన్నారా అని ఎల్లప్పుడూ కయ్యానికి కాలుదువ్వుతూ తమ హద్దుల్ని అతిక్రమిస్తూ బలహీనుల ధన మాన ప్రాణాలను హరిస్తూ, వారి గౌరవ మర్యాదలను మట్టికరిపిస్తూ వ్యవహరించారంటే అక్కడి



సమాజం సజీవదహనం కాకుండా ఉండదుకదా? అక్కడి సామాజిక వ్యవస్థ అనాగరికత పాలవుతుంది. వ్యక్తి కార్యకలాపాలు, సామాజిక వ్యవహారాలు ఒక క్రమపద్ధతిలో సాగాలంటే సాగి దానికి ఒక చట్టం అంటూ ఉండాలి. ఎక్కడైనా సరే నీతి, నిజాయితీలు న్యాయం, ధర్మం, బాధ్యతాభావం మనిషి శాంతి యుతంగా జీవించే విధానం తొలిగిపోయాయంటే అక్కడి రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో సుపరిపాలన దుస్సాధ్యం అవుతుంది.

ఏ జాతి అయినా అందులోని వ్యక్తి స్వార్థానికి లొంగిపోయాడంటే, కేవలం సొంతలాభం కోసం జీవిస్తున్నాడంటే ఆ జాతి మనుగడ సాధ్యంకాదు. ఇతరుల సముద్ధరణ కావాలన్న కనీస తలంపు కూడా ఆ జాతి మనుషులలో లేకపోతే ఆ జాతి సజీవంగా ఉండదు.

ఇక ముస్లిం సమాజం మాట తీసుకోండి, అది కూడా ఎలా ఉందో చూడండి. నైతిక విలువలు మాటల వరకే పరిమితమైపోయాయి. ఇస్లామీ జీవిత విధానం మచ్చుకు కూడా అగుపడడం లేదు. ముస్లింల జీవితం ఒక లక్ష్యం కోసం ఉంది. మంచిని పెంచడం, చెడును తుంచడం, శిష్టరక్షణ, దుష్టశిక్షణ వారి జీవిత లక్ష్యం. ప్రతి ముస్లిం నలుగురికీ మేలు చేకూర్చాలి. చెడు దరిదాపులకు కూడా ఎవరినీ వెళ్ళనివ్వరాదు. ముస్లింగా ఉంటూ చెడును వ్యాపింపజేయడం, మంచిని పెకిలించడమనేది ముస్లింల లక్షణం కాదు. ఒక వ్యక్తి ముస్లింగా పిలువబడుతున్నాడు కానీ అతని దాష్టికం నుండి ఇతర మానవులు సురక్షితంగా లేరు. ఒక వ్యక్తి ముస్లిం పేరు పెటుకున్నాడు కాని అతన్ని ఎవరూ నమ్మడంలేదు. ఒక వ్యక్తి రూపం ముస్లింది, కాని ప్రవర్తన చూస్తే ముస్లింలతో సంబంధం లేదు. ముస్లిం నామమాత్రానికే, అతని ప్రవర్తన చెడులపై, అతని బ్రతుకుతెరువు అక్రమ వ్యవహారాలపై ఆధారపడి ఉన్నాయి. అంతేకాదు మనోవాంఛలకు బానిసయి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడు.

ఒక వ్యక్తి ముస్లిం అని పిలువబడినంత మాత్రాన ఏం లాభం? సత్యాన్ని న్యాయాన్ని అణచివేస్తూ, దాష్టికం చేస్తూ ప్రజలను అణచివేస్తు ఉన్నాడంటే ఆ

సమాజం వినాశకారిణి కాగలదేకాని ఇతరత్రా కాజాలదు. సమాజంలో చెడు పెరిగిపోతుంటే, మంచి దూరం అవుతుంటే, నీతినిజాయితీలు, నమ్మకం భరోసాలు క్షీణిస్తుంటాయి. ఈ పరిస్థితులు దైవకోపాగ్నికి ఆహ్వానం పలుకుతాయి. అలాంటి సమాజంలో జీవనం దుర్భరమవుతుంది. ఇస్లాం ప్రచారం వరకే పరిమితమై ఉంటుంది. పేరుకు ఇస్లాం, సాగించేది దాష్టికం. సత్యధర్మం కంటికగుపడకుండా, వీనులకు వినపడకుండా చేయడానికి అనైతిక శక్తులు ప్రయత్నిస్తూనే ఉంటాయి. ఇస్లాంకు వ్యతిరేకంగా ఘర్షణ సాగిస్తారు అవినీతిపరులు! దేవుడు ఉన్నాడు. ఆయన ప్రసన్నత పొందడానికి మనం కృషి చేయాలి, మరణానంతరం మరో జీవితం ఉంది. దాన్ని సార్థకం చేసుకోవడం మానవుని ధ్యేయం కావాలి అనే భావన మనిషిలో లేకపోతే ఆ వ్యక్తి కేవలం ప్రాపంచిక సుఖాలకు లోనై నైతికంగా పతనమైపోతాడు. వాస్తవం ఏమంటే ఏ జాతి అయినాసరే నైతిక విలువల పతనానికి గురైందంటే అది ఇహపరాలలో నాశనమవుతుంది. ధనాశ పెరిగే కొద్ది మనం ప్రపంచ లాభాల వైపు పరుగెడుతున్నాం. ఈ లాభాపేక్ష మనిషిని, జాతిని స్వార్థం, అవినీతుల వైపుకు లాక్కెళుతుంది. ఈ స్వార్థపరత్వమే ఆర్థిక మనుగడను నిరోధిస్తున్నది.

అనేక మధ్య ప్రాచ్యదేశాల పర్యటన మీద వెళ్ళి విదేశీ దిగుమతులను గురించి అడగ్గా అక్కడి ముస్లింలు మేలురకపు సరుకుల శ్యాంపిల్సును చూపించి ఆర్డర్లు అడ్వాన్సులు పొందాక నాసిరకం సామాగ్రి ఎగుమతి చేస్తారని తెలుసుకొని సిగ్గుపడాల్సి వచ్చింది. ఇలాంటి అపనమ్మకంతో ఆర్థికప్రగతి సాధించగలమా! పెద్దపెద్ద కర్మాగారాలు నడిపేవారు, టోకు వ్యాపారస్థులు లాభార్జనే ధ్యేయంగా చేసుకొని నీతి నియమాలను గాలికి వదిలేశారంటే ఆ కొద్దిమంది ద్రోహం చేసి ధనవంతులు కావచ్చుకానీ జాతి మొత్తం దారిద్ర్యపు ఊబిలో కూరుకొని వర్గ పోరాటానికి దారితీస్తుంది. ఇక రక్తాన్ని పీల్చే ఈ జలగల నుండి జనం ఎప్పుడు తప్పించుకోగలుగుతారు? స్వార్థపరులు విదేశాల్లో మన ప్రతిష్ట మంటగలిపారు. స్వదేశంలో మనవాళ్ళు పని దొంగలయ్యారు. బాధ్యతల్ని విస్మరించారు. కేవలం హక్కుల్ని అనుభవించ



డానికి నిరంతరం పోరాటం చేసే వ్యాధి వీరిని పట్టుకుంది. ఇలాంటి మనస్తత్వంతో ఆర్థిక ప్రగతి సాధ్యమవుతుందా?

భౌతికప్రగతి కోసం మనం విద్యావిధానాన్ని రూపొందించుకున్నాం. విద్యా రంగం ప్రగతి సాధిస్తుందని, గోరంత విషయాన్ని కొండంతలు చేసి గొప్పగా చెప్పు కొంటున్నాం, తరచిచూస్తే ఈ విద్యావిధానం మన యువ కుల్ని చీడపురుగు లుగా చేస్తుంది. మనిషిని మంచి మనిషిగా మలచడానికి, ముస్లిం లను చక్కటి ముస్లింలుగా తయారుచేయడానికి ఈ విద్యా విధానం దోహదపడడం లేదు. అటువంటి తలంపే ఈ విద్యాప్రణాళికలో లేదు. మానవతా విలువలు లేని, ఇస్లామీయ ప్రవర్తన కనపడని యువకుల్ని లక్షలాది సంఖ్యలో ప్రతి ఏటా విద్యాకేంద్రాలు కర్మాగారంలోని సరుకులా తయారు చేస్తున్నాయి. విద్యా ప్రణాళికలలో, విద్యావిధానంలో, విద్యాసంస్థల పరిసరాల్లో, నైతిక, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించే ప్రతిపాదనలే ఉండక పోవటం మన దురదృష్టం. జాతి విశిష్టత మన విద్యావిధానంలో ఉండాలని కూడా మనం తలచడం లేదు. దీని పర్యవసానం మనం చూస్తున్నదేమిటి? మన జీవిత రంగాలన్నిటిలో చిన్న ఉద్యోగాలు మొదలుకొని పెద్ద పెద్ద హోదాలు చేపట్టి గద్దెలనెక్కిన వారందరిలో నీతి నిజాయితీలు లేవు, బాధ్యతల నిర్వహణ తలంపేలేదు. వారికి కొంచెం లాలూచి చూపిస్తే లేదా వారిని భయభ్రాంతు లతో బెదిరిస్తే చాలు సునాయాసంగా సన్మార్గం వదిలేస్తారు. స్వంతలాభం కోసం ప్రజలకు నష్టం కలిగించడానికి, దేశానికి ద్రోహం చేయడానికి వెనుకాడరు. వారి దృష్టిలో అంతరాత్మ ప్రబోధన ఉండదు. మత విలువలు ఉండవు. స్వార్థ ప్రయోజనాలు నెరవేరుతుంటే ఎలాంటి నీతి నియమాలు పాటించరు. శాసనోల్లంఘన వారి అలవాటు అవుతుంది. ఆధ్యాత్మిక శిఖరారోహణ మాట అటుంచండి. వారి విద్యావిధానం కనీసం భౌతిక పురోగతికి దోహదపడితే అది కూడా నయమే. కాని విచారకరమైన విషయం ఏమిటంటే, నీతి నడవడికలతో ఏమాత్రం నిమిత్తం లేకుండా బాధ్యతల నుండి

పారిపోతారు. భయాందోళనలు వచ్చి మీద పడ్డాయంటే వాటినెదుర్కొని నిలిచే బలం వారిలో ఉండదు. అలాంటప్పుడు ఈ ప్రాపంచిక జీవిత రంగాలలోనైనా వారు పురోగమిస్తారని ఎలా ఆశించగలం?

సృష్టికర్త మనిషికి భౌతికంగా కొంత బలం ఇచ్చాడు. భౌతిక వసతులు కల్పించాడు. ఇవ్వబడిన వసతులను, వనరులను సద్వినియోగం చేసుకోవడమే అసలు శక్తి. మనిషి దారితప్పి చెడిపోయాడంటే, ఇవ్వబడిన భౌతిక వసతులు నిష్ప్రయోజనం అవుతాయి. భ్రష్టుడయిన మనిషి దాష్టిక ప్రభావాన్ని ప్రభుత్వం కాని, చట్టంకాని ఆపజాలదు. చట్టాలు, శాసనాలు ఏదైనా చెడును నిరోధించాలంటే ఆ చట్టాన్ని అమలుపరిచే వ్యక్తుల్లో నైతిక బలం ఉండాలి. ప్రపంచంలో ఏ దేశమైనా మంచి పరిపాలన కోసం ఎన్ని చట్టాలు చేసినా వాటిని అమలు పరచే అధికారులే శాసనోల్లంఘనకు పాల్పడుతుంటే, చెడు ప్రవర్తన ద్వారా సమాజంలో అరాచకం సృష్టిస్తున్నారంటే, ప్రభుత్వం ఏ మంచి పరిణామాల కోసం కృషి చేయదలచిందో వాటిని సాధించలేదు. అందుకు భిన్నంగా అక్రమ లాభార్జన కోసం అవినీతిపరులు సరికొత్త ద్వారాలు తెరుస్తారు. సమాజంలో లంచ గొండితనం, అధర్మవ్యవహారాలు రాజ్యమేలుతాయి. చట్టం న్యాయ సమ్మతంగానే ఉంటుంది కాని, సమాజంలో న్యాయానికి బదులు అన్యాయం నెలకొంటుంది. అసలు చట్టంలో ఎలాంటి మహత్యాలుండవు. న్యాయపాలన కోసం గద్దెనెక్కినవారే చట్టాన్ని ఖూనీ చేసేవారైతే నియమ నిబంధనలకు కట్టుబడి ఉండాల్సినవారే దౌర్జన్యానికి దిగితే పరిస్థితి ఏమవుతుంది? దేశ పరిస్థితుల్ని సమీక్షించి చూస్తే దేశాన్ని పరిపాలించే నిరంకుశ శక్తులు ప్రకృతి ఒనరుల్ని ప్రభుత్వ పరం చేశాయి. దాంతో ప్రజలు దేశంలోని ప్రకృతి ఒనరులను ఉపయోగించుకొనే హక్కు కోల్పోయారు. ఒనరులు వాడుకొని సామాజిక న్యాయం చేకూర్చేవారు లేకపోయారు. ప్రభుత్వాన్ని నడిపే యంత్రాంగమే దేశంలోని ప్రకృతి ఒనరుల ద్వారా ప్రయోజనం పొందుతుంది. ఈ ప్రభుత్వాధి కారులకు బాధ్యతల నిర్వహణ తలంపే ఉండదు.



ప్రజాసంక్షేమం వారికి అసలే పట్టదు. పర్యవసానం ప్రజలు ఎంత లాభపడి బ్రతకాలో అందులో పది శాతం కూడా లబ్ధిపొందలేరు. పాలనా యంత్రాగం లోని అధికారుల లంచగొండితనానికి, ప్రజాధన దుర్వినియోగానికి, సిఫారసులకు తమ పలుకుబడి వాడుకొంటారు. స్వార్థ ప్రయోజనాల కోసం ప్రాకులాడుతారు. రాజ్యాంగం, చట్టాల పట్ల వారిలో ఏమాత్రం గౌరవం ఉండదు. ప్రభుత్వానికి ట్యాక్సుల ద్వారా వచ్చే రాబడిని కూడా వారు దిగమింగుతారు. మిగిలిన కాస్త సొమ్ముతో ప్రభుత్వం ఏ ప్రయోజనాలు సాధించాలని ఆశిస్తుందో అది సాధ్యంకాదు.

రాజ్యాంగం, చట్టాలు సవ్యంగా ఉంటూ రాజ్యాధినేతలు న్యాయ శీలురుగా ఉండి కేవలం ప్రభుత్వ యంత్రాంగంలోని అధికారులు దారి తప్పినవారైనప్పుడు ఇలాంటి పరిస్థితులే ఎదురవుతాయి. ఇక రాజ్యాంగం, దానిననుసరించి చేయబడే చట్టాలు కూడా అన్యాయమైనవిగా ఉన్నప్పుడు, అధినేతలు అక్రమ విధానాలకు పాల్పడుతుంటే అక్కడ సహజంగానే పెద్ద ఎత్తున విచ్ఛిన్నం జరుగుతుంది; సమాజంలో సంస్కరణకు బదులు సంక్షోభం సంభవిస్తుంది. మనం ఏలికలను, చట్టాలు చేసే అధినేతల్ని ఎన్నుకోవడానికి ప్రజాస్వామ్య పద్ధతిని పాటిస్తున్నాం. ప్రజాస్వామ్యంలో ఏ మహత్యం లేదు. ఎన్నికలు సక్రమంగా జరగడానికి, ప్రజాస్వామ్యం విజయవంతం కావడానికి కొన్ని నీతి నియమాలు పాటించాల్సి ఉంటుంది. అందులో నైతికత లోపిస్తే ప్రజాస్వామ్యం నడవడమే కష్టం. ప్రజాస్వామ్యానికి కావలసిన కనీస గుణగణాలు కొన్నిటిని పరిశీలిద్దాం:

1. ఏ సమాజంలో ప్రజాస్వామ్యం రాజ్యమేలుతుందో అక్కడి ప్రజలలో వారి హక్కుల విషయమయి నిజమైన చైతన్యం ఉంటుందో, వాటి సాధన కోసం దృఢనమ్మకం ఉంటుందో, వారు తమపై నిరంకుశాధికారులు పెత్తనం చెలాయించడానికి అడ్డుకొనే ధైర్యసాహసాలుంటాయో, వారు ఎలాంటి భయ ప్రలోభాలకు గురికాకుండా, అంతరాత్మ ప్రబోధనకు వ్యతిరేకంగా నడుచ

కోకుండా, స్వార్థం కోసం, వంశం కోసం, కులగోత్రాల కోసం పనిచేయకుండా, పనికిరానివారిని ఎన్నుకోకుండా ప్రవర్తిస్తే లక్ష్యాన్ని సాధించవచ్చు.

2. దేశంలో పరిపాలన బాధ్యతలు వహించిన కార్యకర్తలు ఎలా ఉండాలో పరిశీలిద్దాం. రాజ్యరక్షణ కోసం నియమించబడ్డ సైనికులు దేశం పట్ల ప్రేమ, రాజ్యాంగం పట్ల అచంచల విశ్వాసం, ప్రజాస్వామ్యం పట్ల నమ్మకం కలిగి ఉండాలి. ప్రజాస్వామ్యాన్ని నిర్మూలించాలనే ఉద్దేశంగాని, దాని స్థానంలో మరో వ్యవస్థను ప్రవేశపెట్టే తలంపుగాని ఉండరాదు. రాజ్యాంగ నిబంధనలు, వాటిననుసరించి చేయబడ్డ చట్టాలకు వ్యతిరేకంగా కార్యకర్తల్ని ఉపయోగించే దుస్సాహసం వారిలో ఉండరాదు. ప్రజాస్వామ్య పరిరక్షణ పాలకవర్గ లక్ష్యం కావాలి. వారి ఆచరణ ఆ లక్ష్యసాధనకు దోహదపడాలి. అదే కార్యాచరణకు వారు కట్టుబడి ఉండాలి. రాజ్య పాలకులు సమాజం ఎన్నుకొన్న అభ్యర్థులు. సమాజం ఏ ఒత్తిడులకు లోనుకాకుండా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో తమ అభ్యర్థులను ఎన్నుకొంటారు. ఆ అభ్యర్థులు ప్రజాభీష్టాలననుసరించి రాజ్యపాలన చేయాలి. ప్రజలు అభ్యర్థుల్ని ఎన్నుకోవడంలో తమ స్వేచ్ఛను కోల్పోకూడదు. వారిపై ఎవరైనా ఒత్తిడి చేసి బలవంతంగా మరెవరినైనా ఎన్నుకోవడానికి తలొగ్గేలా చేయరాదు.

3. సమాజంలో పలుకుబడి కలవారు తమ స్వార్థపరత్వంలో అంధులై పోయి స్వంతలాభం కోసం అనువైన వైనం కలిగిఉండడానికి ప్రయత్నించ రాదు. అలా చేసి అంతరాత్మని విక్రయించేవారుగా మారి, పిరికివారిగా చేసి, అవినీతిపరులుగా తయారుచేయరాదు. ఎన్నుకోబడిన అభ్యర్థులు అధికార పిపాస కలవారై ఉంటే వాటి హద్దుల్ని గుర్తెరిగినవారై ఉండాలి. అధికార పిపాసతో బలవంతంగా తమ పలుకుబడిని ప్రజలపై రుద్దేవారు కాకూడదు. మంచిపనులు చేయడం వల్ల సమాజంలో వారు నమ్మకస్తులుగా మారాలి. ప్రజలు తమ పట్ల ప్రేమాభిమానాలు చూపి అలాంటి వారిని అభ్యర్థులుగా ఎన్నుకొంటే వారు రాజ్యపాలనా బాధ్యత సక్రమంగా నిర్వహించేవారుగా



మారాలి. ఎన్నుకోబడిన అభ్యర్థులు అధికారాన్ని బలవంతంగా హస్తగతం చేసుకొనేవారు కాకుండా ప్రజాసేవ చేస్తూ ప్రజల మన్నన పొందేవారుగా ఉండాలి. ప్రజాభిప్రాయంతో ప్రజల ఆదరాభిమానాలు చూరగొనినప్పుడే వారు అధికారంలోకి రావాలి.

పైన పేర్కొనబడిన ఈ మూడు గుణగణాలు అభ్యర్థులలో లోపిస్తే అక్కడ ప్రజాస్వామ్యం ఉండదు. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు ఎల్లప్పుడూ పటిష్టమైన పునాదుల మీదనే నిలబడతాయి. వాటి బరువు మోయడానికి నిర్భేద్యమైన పునాదులు కావాలి. తుప్పుపట్టిన లేదా చెదలు పట్టిన పునాదులపై ప్రజాస్వామ్య భవనం నిర్మిస్తే అది కొద్ది కాలంలోనే నేల కూలడం ఖాయం. అలాంటి వ్యవస్థలో ప్రజాస్వామ్యం నామమాత్రంగా ఉంటుంది. బలవంతులే రాజ్యమేలుతారు. అన్యాయంగా, అక్రమంగా అధికార పీఠం ఎక్కినవారు ఎన్నటికీ చిత్తశుద్ధితో పని చేయరు. వారు చట్టాలు చేయడం లోగాని వాటిని అమలు పరచడంలోగాని నీతి న్యాయాలకు బదులు స్వార్థ ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తారు. అలాంటివారు చట్టాలను గౌరవించడం గాని, సమాజ సంస్కరణకు పాటుపడటంగాని ఎన్నటికీ జరగదు.

మన నైతిక నిర్మాణం ఏ పునాదులపై నిర్మించబడుతుందో అవే విచ్ఛిన్నమై పోతున్నాయి. ముస్లింల లేక జాతి నైతిక నిర్మాణానికి అసలైన పునాదులు దేవుడు, దైవప్రవక్త, ఖుర్ఆన్, పరలోకం లాంటి మౌలిక విషయాల పట్ల దృఢమైన విశ్వాసం కలిగి ఉండటమే. కాని మన పరిపాలనా వ్యవస్థ, విద్యావిధానం, విద్యాపరిసరాలు ఈ మౌలిక విశ్వాసాలను పటిష్ఠపరచడానికి బదులు రోజురోజుకు వాటిని బలహీనపరుస్తున్నాయి. దీనికి భిన్నంగా ధర్మ రాహిత్యమైన ఓ నాగరికతకు సంబంధించిన భావనలు, విలువలు, తీరు తెన్నులు ప్రజల హృదయాల్లో చోటుచేసుకుంటున్నాయి. ఈ నిర్వాకం వల్ల మన సమాజంపై ఎంత దుష్ప్రభావం పడుతున్నదో ఎవరూ ఆలోచించడం లేదు. తరువాత మన నైతిక నిర్మాణానికి ఆధారమైన ధర్మాధర్మాల విచక్షణ విషయం.

మనం దీన్ని కాపాడటానికి బదులు నిర్మూలించడంలో మన శక్తి సామర్థ్యాలను వినియోగిస్తున్నాం. మన ఆర్థిక వ్యవస్థ అంతా పూర్తిగా వడ్డీపై ఆధారపడి నడుస్తోంది. ఇస్లాం వడ్డీ విధానాన్ని నిషేధించిందని ప్రతి ముస్లింకు తెలుసు. మన సమాజంలో మద్యపానం రోజురోజుకు ఎక్కువయిపోతోంది. గతంలో ముస్లింలు మద్యం మహమ్మారిని పూర్తిగా అంతమొందించడంలో ఎంతటి ఘనవిజయం సాధించారో ప్రపంచ చరిత్ర చదివినవారందరికీ తెలుసు. ఇక లైంగిక అక్రమ వ్యవహారాల విషయానికి వస్తే ఇప్పుడివి కూడా నానాటికి పెరిగి పోతున్నాయి. మనం పాశ్చాత్య నాగరికత అనుకరణలో పడి అశ్లీల చేష్టలు, అర్ధనగ్న వస్త్రధారణ, స్త్రీ పురుషుల విచ్చలవిడి కలయికలు, బూతు సాహిత్యం, అశ్లీల పాటలు, నీలిచిత్రాల ద్వారా వీటిని వృద్ధి చేస్తున్నాం. పూర్వం మన సమాజం నైతిక విధానం అనుసరిస్తూ ఇలాంటి రుగ్మతలకు దూరంగా ఉండేది. ఈ నీతి నియమాలన్నీ మట్టిలో కలసిపోయిన తరువాత ఇక సమాజంలోని నేతలు, ప్రజలు ధర్మాధర్మాల, మంచీచెడుల హద్దుల్ని గుర్తించి నడుచుకుంటూ అవినీతి, అక్రమ లావాదేవీలు, మోసం, నమ్మక ద్రోహాలు, దోపిడీ దొంగతనా లకు దూరంగా ఉండగలరని ఆశించగలమా?

మూడవ ముఖ్య విషయం మనల్ని నైతిక శిఖరాలపై స్థిరంగా ఉంచడానికి మన ధర్మం ద్వారా, మిల్లీ సంప్రదాయాల ద్వారా మనకు లభించిన విలువలు ఎన్నో ఉన్నాయి. వాటిని మనం విస్మరించాం. సత్యాభిలాష, న్యాయం, నిజాయితి, రుజువర్తనం, సంతృప్తి, లజ్జ, దయాసానుభూతులు– అన్నిటికంటే ముఖ్యమైన దైవభీతి పరాయణత, పరోపకారం ముస్లింలుగా మనకు ఎంతో విలువైన విషయాలు. కాని మనం ఈనాడు వీటికి బదులు సుఖమయ జీవితం, భోగలాలస, హోదాఅంతస్తులు, అధికార పదవుల్ని విలువైన విషయాలుగా భావిస్తున్నాం. ఈ అనైతిక అగాధం నుండి, దాని దుష్ఫలితాల నుండి మనం ఎలా బయటపడగలమని మీరు అడుగుతున్నారు.

కొన్ని వందల సంవత్సరాల నుండి మనం సత్యం, ధర్మం, నీతి,



న్యాయం, నిజాయితీలకు బదులు భౌతిక ప్రగతికి ప్రాధాన్యం ఇస్తున్నాం. జీవన ప్రమాణం పెంచుకోవడానికి ఉత్సాహపడుతున్నాం. నైతిక విలువలు మాత్రం క్షీణించిపోవాలి. చివరికి నైతిక నిర్మాణం కోసం సామూహిక కృషి చేయ వలసిన అవసరాన్ని కూడా మనం గుర్తించడం లేదు.

ఇలాంటి పరిస్థితుల్లో ముందుగా నీతినడవడికల విషయమయి ప్రజల్లో చైతన్యం తీసుకొని రావాలి. ముఖ్యంగా ప్రజా నాయకుల్లో, మేధావుల్లో దీని పట్ల బాధ్యతా భావం జనించాలి. నైతిక విలువలకు ప్రాధాన్యం ఇవ్వకుండా మనం ఏవిధమైన ప్రగతి సాధించలేం. అంతేకాదు, మనం ఒక స్వేచ్ఛాయుత మైన జాతిగా మనుగడ సాగించడం కూడా సాధ్యం కాదు. అప్పుడు మనం జాతీయ స్థాయిలో నైతిక నిర్మాణం కోసం ఏ విధమైన కృషి కూడా చేయలేం. దైవానుగ్రహం వల్ల వ్యక్తిగత స్థాయిలో ఈ కృషి అక్కడక్కడ జరుగుతోందన్నది నిజమే. మన సమాజంలో తమ వరకు ఇలాంటి కృషి చేసేవారు ఎల్లప్పుడూ ఉంటూనే ఉన్నారు. కాని దాని వల్ల చెప్పుకోదగ్గ ఫలితాలు ఉండవు. జాతీయ నైతిక నిర్మాణం జాతీయ స్థాయిలో కృషి చేసినప్పుడే సాధ్యమవుతుంది. జాతీయ స్థాయిలో కృషి జరగాలంటే జాతి నాయకులలో, పాలకులలో నైతిక నిర్మాణం ఆవశ్యకతను గురించిన స్పృహ, నీతిరాహిత్య దుష్ఫలితాలను గురించిన చైతన్యం ఉండాలి.

కేవలం నైతిక నిర్మాణం గురించిన స్పృహ మాత్రమే ఉండటం వల్ల లక్ష్యం నెరవేరదు. స్పృహ తరువాత నైతిక నిర్మాణానికి కావలసిన అసలు ప్రాతిపదికలు ఏమిటీ అనే విషయం కూడా బాగా తెలిసి ఉండాలి. మీరు కేవలం నీతినడవడికలు–నీతినడవడికలు అంటూ నినాదాలు చేస్తూ ప్రచార ప్రకటనలు చేసినంత మాత్రాన కూడా ఈ లక్ష్యం నెరవేరదు. దాని కోసం మంచీచెడుల విచక్షణ చేసే, నైతిక విలువలను నిర్దేశించే కొన్ని ప్రత్యేకమైన మౌలిక విషయాలు కావలసి ఉంటుంది. ప్రజల హృదయాల్లో పటిష్ఠంగా

పాదుకోగలిగే కొన్ని మౌలిక విశ్వాసాలు ఉండాలి. వీటన్నిటి కోసం మీ దగ్గర నీతినడవడికల పునాదులు లేపగలిగే ఓ సమగ్రమైన పథకం ఉండాలి. మానవులను తయారుచేసే ముందు మీరు ఎలాంటి మానవులను తయారుచేయదలిచారో తెలిసి ఉండాలి. అలాంటి ప్రత్యేక మానవులు ఏ విధంగా తయారవుతారు అనే విషయం కూడా మీకు బాగా తెలిసి ఉండాలి.

మూడవ విషయం– మీరు ఈ దేశప్రజల నైతిక నిర్మాణం కోసం కృషి చేయదలచుకుంటే బయట ఇతర జాతుల జీవన విధానాలను, అక్కడి తత్వ విచారాన్ని తీసుకోవడానికి బదులు ఇక్కడి ప్రజల స్వభావం, మనోభావాలను, వీరి మత సంప్రదాయాలను మాత్రమే దృష్టిలో పెట్టుకోవలసి ఉంటుంది. ముఖ్యంగా ముస్లింల వ్యవహారంలో ఈ విషయం మరింత ప్రాముఖ్యం సంతరించుకుంటుంది. ముస్లిం సముదాయానికి గతంలో ఒక మహోజ్వల చరిత్ర ఉంది. దీనికొక ప్రత్యేక సిద్ధాంతం, తత్వవిచారం, జీవన విధానం ఉన్నాయి. ముస్లింలు అనేక శతాబ్దాల నుండి కొన్ని ప్రత్యేక విశ్వాసాలు కలిగి ఉన్నారు; వారి దగ్గర మంచిచెడుల విచక్షణకు సంబంధించిన కొన్ని కొలమానాలు ఉన్నాయి; ప్రభావవంతమైన, క్రియాత్మకమైన కొన్ని నైతిక విలువలు ఉన్నాయి. వారి గత చరిత్ర మానవత్వానికి సంబంధించి అనేక మచ్చు తునకలను సృజించింది; నీతినడవడికల విషయంలో అత్యున్నత మైన ఉదాహరణలను నెలకొల్పింది.

మీరు వీటన్నిటిని విస్మరించి బయటి నుంచి ఇతర జాతుల తాత్విక చింతన, నీతి కొలమానాలను తెచ్చి వాటిని ఇక్కడి ప్రజలకు అన్వయింపజేయడానికి ప్రయత్నిస్తే, సంవత్సరాల తరబడిగా పాత పునాదులను పడగొట్టి కొత్తపునాదులను నిర్మించడంలోనే మీ శక్తి సామర్థ్యాలు వినియోగమవుతాయి. ఈ ప్రయత్నాలు ఇక్కడి ప్రజలలో ఇప్పటి దాకా మిగిలివున్న నీతినడవడికలు కూడా అంతమైపోతాయి. దీనికి బదులు మీరు ఇస్లాం సూత్రాలు, దాని సంప్రదాయాల ఆధారంగా నైతిక నిర్మాణం కోసం కృషి చేయదలచుకుంటే



ఈరోజు నుంచే ఆ పని ప్రారంభించండి. అయితే నిర్మాణంతో పాటు విచ్చిన కరమైన పనులకు మాత్రం ఎలాంటి తావీయకూడదు.

ఇస్లాం పునాదులపై నైతిక నిర్మాణం గురించిన విషయాన్ని పరిమిత భావంలో తీసుకోకండి. ఇది విస్తృత భావంతో కూడిన విషయం. దాని కోసం మీరు మీ విద్యావిధానాన్ని పూర్తిగా మార్చివేయవలసి ఉంటుంది. పాఠ్య ప్రణాళికలు, బోధనా పద్ధతులు, పరిసరాలు మారవలసి ఉంటుంది. ఈ పని కోసం (రేడియో, టెలివిజన్, పత్రికలు, సాహిత్యం వగైరా) ప్రచార ప్రసార సాధనాలన్నిటిని వినియోగించాలి. వాటి దుర్వినియోగంపై ఆంక్షలు విధించాలి. దీని కోసం ప్రభుత్వ యంత్రాంగంలో, దేశ చట్టాలలో మార్పులు తీసుకురావలసి ఉంటుంది. కార్యనిర్వాహక విధానాలను సంస్కరించవలసి ఉంటుంది. శిక్షణా విధానాలలో పెనుమార్పులు తీసుకురావాలి. వీటన్నిటికి ముందు మన రాజకీయ నాయకుల్లో చిత్తశుద్ధి, సదుద్దేశం ఉండాలి. ఎన్నికల్లో సులభంగా గెలవడానికి, బలవంతంగా అధికారంలోకి రావడానికి వాడే సాధనాలు, విధానాలలో కూడా సంస్కరణ జరగాలి. ఇది అంత తేలికైన పని కాదు. ఇది ఎంతో కఠినమైన పని. జాతి మునిగిపోతే ఇక ఏ ఒక్కరూ బయట పడలేరని సామాన్యులు, ప్రముఖులు అంతా తెలుసుకున్నప్పుడే ఈ పని సులభసాధ్యమవుతుంది.

**–: సమాప్తం :–**

జాతి నిర్మాణంలో నైతిక విలువలు

## తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్ట్ (రిజిష్టర్డ్) ప్రచురణలు

1. దివ్యఖుర్ఆన్
2. ఖుర్ఆన్ అవగాహనం (30వ భాగం)
3. దివ్యఖుర్ఆన్ (30వ భాగం)
4. హదీసు వెలుగు (స్టాకులో లేదు)
5. హదీసు వెలుగు (అరబీ మూలంతో)
6. ప్రవక్త ప్రవచనం (అరబీ మూలంతో)
7. ఇస్లామీయ జీవన సరళి
8. మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం)
9. ఇస్లాం అపార్థాల మబ్బుల్లో
10. ఇదియే ఇస్లాం
11. నేను ఆరాధించే ఇస్లాం
12. వెన్నెల తెరలు
13. సందేహాలు-సమాధానాలు
14. జుమా ప్రసంగాలు
15. సంకెళ్ళు
16. ప్రభువు పిలుస్తున్నాడు
17. ఆధునిక ఆర్థిక సిద్ధాంతాలు
18. ధర్మపథంలో జీవనరథం
19. ఇస్లాం శిక్షణ
20. ఆరాధనలు
21. నమాజ్ పుస్తకం
22. ఇస్లామ్ ప్రవక్త ముహమ్మద్
23. ఇస్లామ్ మరియు అజ్ఞానం
24. సాక్ష్యం మానవాళి సమక్షంలో
25. ఇస్లాం రాజకీయ సిద్ధాంతం
26. హేతువు కాంతిలో దైవప్రవక్త
27. ప్రవక్త సందేశం
28. ఖుర్ఆన్ అవగాహనకు మూలసూత్రాలు
29. భవబంధాలు మోక్షానికి ప్రతిబంధకాలా?
30. అంతరానితనం
31. ఆదర్శమూర్తి
32. శ్రేయస్కరమార్గం
33. మరణానంతర జీవితం
34. ధర్మ సంస్థాపనం
35. నమాజ్
36. ఇస్లాం పరిచయం
37. ముఖ్య హితవులు
38. కారుణ్య వ్యవస్థ
39. దివ్యఖుర్ఆన్ ముహమ్మద్ రచనకాదు
40. పరదా ప్రగతికి ప్రతిబంధకమా?
41. యదార్థమేది?
42. దైవ నియమావళి
43. లోకశాంతి
44. మతము - రాజకీయం
45. నిర్మాణం - విచ్ఛిన్నం
46. ముస్లిం పర్సనల్ లా
47. ఈమాన్ వాస్తవికత (ఖుత్బాత్ 1వ భాగం)
48. ఇస్లాం వాస్తవికత (ఖుత్బాత్ 2వ భాగం)
49. ఆరాధనల వాస్తవికత (ఖుత్బాత్ 3వ భాగం)
50. జకాత్ వాస్తవికత (ఖుత్బాత్ 4వ భాగం)
51. హజ్ వాస్తవికత (ఖుత్బాత్ 5వ భాగం)
52. కలిమయే తయ్యిబా అర్థం
53. అల్ ఫాతిహా (తఫ్హీముల్ ఖుర్ఆన్)
54. ఇస్లామీ మతధర్మం
55. పెట్టుబడిదారీ-సామ్యవాదం-ఇస్లాం
56. ఇస్లాం దృష్టిలో మద్యనిషేధం
57. ధర్మపథం
58. సత్యధర్మం
59. ఖురానీ గాధలు
60. దైవప్రవక్తలు (1వ భాగం)
61. దైవప్రవక్తలు (2వ భాగం)
62. దైవప్రవక్తలు (3వ భాగం)
63. దైవప్రవక్తలు (4వ భాగం)
64. నీతి కథలు (1వ భాగం)
65. నీతి కథలు (2వ భాగం)
66. నీతి కథలు (3వ భాగం)
67. నీతి కథలు (4వ భాగం)
68. ఈ తల్లి ఒడిలో...
69. బుష్రా ఉత్తరాలు
70. ప్రియమైన అమ్మకు...
71. తీర్పులు
72. విరిసిన మొగ్గలు
73. మణిహారం (1వ భాగం)
74. మణిహారం (2వ భాగం)
75. మహనీయుల బాట (1వ భాగం)
76. మహనీయుల బాట (2వ భాగం)
77. నికాహ్ ప్రసంగం
78. జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర(1వభాగం)
79. జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర(2వభాగం)
80. జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర(3వభాగం)
81. దివ్యగ్రంథంలో దైవప్రవక్త
82. దైవదాస్యమే మానవ ఔన్నత్యం
83. మానవ హక్కులు
84. జాతీయ సమైక్యత
85. ఇస్లాం ప్రబోధిని (మొదటి భాగం)
86. ఇస్లాం ప్రబోధిని (రెండవ భాగం)
87. ఇస్లాం ప్రబోధిని (మూడవ భాగం)
88. ఇస్లాం ప్రబోధిని (నాల్గవ భాగం)
89. బైబిల్‌లో ముహమ్మద్
90. మానవులు - సమస్యలు
91. దైవ మార్గంలో సతత సమరం-జిహాద్
92. ప్రియ ప్రవక్త (సఅసం)
93. మానవసేవ
94. టెర్రరిజం-ఇస్లామీయ బోధనలు
95. మాటల ముత్యాలు
96. హజ్రత్ సాలమ్ (రజి)
97. సామాజిక న్యాయం ఇస్లాంలోనే సాధ్యం
98. ఇస్లామీయ పరిభాషలో జిహాద్
99. రండి! ఈ ప్రపంచాన్ని మారుద్దాం!
100. భారతీయ సమాజంలో పరమత సహనం
101. నవయుగం నవతరం
102. భారత దేశంలో ఇస్లామీ సందేశం
103. ఇస్లాం ఉగ్రవాదానికి వ్యతిరేకం
104. సత్యాన్వేషణ
105. మానవుల్లో సోదరభావం
106. శాంతి ఎలా స్థాపితమవుతుంది?
107. పరలోక భావన భారతీయ సాంప్రదాయాలు
108. హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి)
109. హజ్రత్ ఉమర్ ఫారూఖ్-యె-ఆజమ్(రజి)
110. హజ్రత్ ఉస్మాన్ గని (రజి)
111. హజ్రత్ అలీ (రజి)
112. ప్రవక్త (సఅసం) వారి ప్రాణమిత్రులు
113. అమెరికాలో నవ ముస్లిముల వాస్తవ గాథలు
114. ఇస్లాం అధ్యయనం ఎందుకు చేయాలి?
115. నిన్ను నీవు తెలుసుకో
116. స్వీయ సంస్కరణ
117. బాలశ్రామికులు
118. జమాఅతె ఇస్లామీ హింద్ ప్రాధాన్యతలు
119. దైవదౌత్యం ముగింపు
120. ధర్మపథంలో అవరోధాలు
121. హజ్రత్ ఆయెషా (రజి)
122. ఎడారిపువ్వు
123. మానవులంతా ఒక్కటే
124. మధురమైన మాటలు
125. తూరుపుతావి
126. ఖుర్ఆన్ 24 ఆయత్‌లు-అభ్యంతరాలు, వాస్తవికత
127. ఖుర్ఆన్ అవగాహనం (మొదటి సంపుటం)
128. హజ్ పరమార్థం
129. ఒక మనిషి రెండు వైఖరులు
130. క్యాంపస్ గైడ్ (ఎస్.ఐ.ఓ.)
131. ఖుర్ఆన్ దైవగ్రంథం
132. తెలుగు అధికార భాష కావాలంటే...
133. దానా హకీమ్
134. దాంపత్య నియమాలు
135. ప్రపంచ మతాలు-ఇస్లాం
136. భారత స్వాతంత్ర్యోదమం- ముస్లింలు
137. మైసూరు పులి-టిప్పుసుల్తాన్
138. షహీద్ యె ఆజం-అష్ఫాఖుల్లా ఖాన్
139. మానవ మహోపకారి ముహమ్మద్ (స)
140. మేరాజ్ యాత్ర - సందేశం
141. ఒడి నుండి సమాధి వరకు
142. రమజాన్ శుభాలకు అర్హులు
143. రమజాన్ సత్కార్యాల సమాహారం
144. హజ్రత్ ఇమామ్ హుసైన్
145 అంతరిక్ష అధ్యయనం-దివ్యఖుర్ఆన్
146. భారత స్వాతంత్ర్యోద్యమం-ముస్లిం మహిళలు
147. ఉమ్మడి కుటుంబం - ఇస్లామ్
148. బహుభార్యత్వం-ఎప్పుడు-ఎందుకు?
149. భ్రూణహత్యలు
150. వివాహ సంబంధాల ఎంపిక ఎలా చేయాలి?
151 వివాహసంబంధాలు-అసమానతా భావాలు ఇస్లామ్
152. వివాహాలు దుబారా ఖర్చులు
153. లింగవివక్ష
154. సంతానానికి శిక్షణ
155. తలాఖ్
156. దిక్సూచి